నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
17 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



## ప్రత్యర్థి పార్టీల..
# కేడర్‌పై ఫోకస్..!!

- ఆపరేషన్ ఆకర్షకు తెర తీసిన పార్టీలు
- ప్రత్యర్థి కేడర్ తమ వైపుకు తిప్పుకునే నజరానాలు
- ముఖ్యంగా బూత్ కన్వీనర్లపై గురి
- పార్టీలన్నీ ఓట్లు తీసివేత,చేర్చడంపై పరుగులు
- 15 ఏళ్ళ క్రితం ఊరి విడిచినా ఇప్పటికీ ఓట్లు ఉన్న వైనం

**రాజకీయంలో ప్రత్యర్థి బలం కంటే బలహీనతలను పరిగణలోకి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆపరేషన్ ఆకర్షును ప్రయాగించి ప్రత్యర్థుల కేడర్‌పై కూడా గురిపెట్టింది. ప్రత్యర్థి కేడర్‌లో కొద్దిగా లూజు కనపడినా... వారి తమ వైపుకు తిప్పుకునే విధంగా ఎర చూపుతున్నారు. తాయిలాలు, పదవుల ఎర చూపి తమ వైపుకు తిప్పుకుంటున్నాయి. ముఖ్యంగా బూత్ కమిటీలు, గ్రామాలు విడిచి వెళ్ళిన వారి ఓట్లను పరిగణలోకి తీసుకుంటూ తమకు ఓటు వేయని వారిని జాబితాలో తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక్కొక్క గ్రామానికి సంబందించిన బూత్ కమిటీ కన్వీర్లపై ప్రత్యర్థి పార్టీలు ఫోకస్ పెట్టి వారిని తమ వైపు తిప్పనే వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నాయి. వారిని తమ వైపుకు తిప్పుకునే విధంగా వారికి భారీ నజరానాలు, అవసరమైతే పార్టీ నామినేటెడ్ పదవి ఇవ్వాలని చూస్తున్నారు.**

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

రాష్ట్రంలో కు'యుక్తి 'రాజకీయాలు నడుస్తున్నాయి. వైసిపి,టిడిపి, జనసేన. బిజేపి,కాంగ్రేస్ పార్టీలు కుయుక్తి రాజకీయాలు చేయడంలో దిట్టగా మారాయి. రాజకీయాలు కమర్షియల్ అయిన నేపథ్యంలో డబ్బు విచ్చల విడిగా చల్లేందుకు కూడా వెనుకాడటంలేదు. 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారిన తరుణంలో ఏ చిన్న అవకాశాన్ని వదులుకోకూడదన్న నిర్ణయంలో ఉన్నారు. ముఖ్యంగా వైసిపి, టిడిపిలు ఈ పందాను కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే ప్రత్యర్థి పార్టీల కంచుకోటలపై కన్నేసిన నేతలు వారి ప్రయత్నాలలో బీజీగా ఉన్నారు. ఏ పార్టీ అయినా..ఎంత కేడర్ ఉన్నా ..ఎన్నికల సమయంలో 'పోల్ మేనేజ్‌మెంట్ 'లేకపోతే ఓడిపోవడం తథ్యం. ఈనేపథ్యంలో ఎన్నికల సమయంలో పోల్ మేనేజ్ చేసే వారిపై కన్నేసిన పార్టీల నేతలు వారిని తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలలను ముమ్మురం చేశారు. ఇదిలావుండగా, పాలక వైసిపి ఎన్నికలకు సంబంధించి అన్నీ అంశాలను తమ చేతుల్లోకి తీసుకుని బలంగా కన్పిసోంది. కొందరిని ఆపరేషన్ ఆకర్ష ద్వార పార్టీలోకి తీసుకున్న వైసిపి వ్యూహాత్మక ఎత్తుగడలలో టిడిపి కంటే ముందుందని చెప్పవచ్చు. కాగా, వైసిపి బలహీనతలను తమకు అనుకూలంగా మలుకుంటూ ముందుకు సాగుతోన్న టిడిపికి కూడా అనేక అంశాలు కలిసి వస్తున్నట్లు తెలుస్తుంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వైసిపిపై నెలకొన్న అసంతృప్తులను తమకు అనుకూలంగా మలుచుకుంటూ ముందుకు సాగుతున్నారు. అదే విధంగా పాలక పార్టీ లొసుగులను తమ వేగల ద్వార తెప్పించుకుంటున్న టిడిపి వైసిపిని నైతికంగా దెబ్బకొట్టాలంటే ద్వితీయశ్రేణి కేడర్‌ను అనుకూలంగా చేసుకుంటుంది. పైకి కనిపించడంలేదు.. కాని వైపిపిలో అంతర్ఘత విభేదాలు ఉన్న మాట వాస్తవం.ఇది పసిగట్టిన టిడిపి ఆయా ప్రాంతాలలో తమ సైన్యంను పంపించి వైసిపి సైన్యంను తమ వైపు తిప్పుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లుగా సమాచారం అందుతోంది.

**మూడు నెలల ముందే మేల్కొన్న వైసిపి:**

2024 ఎన్నికలే లక్ష్యంగా చేసుకున్న వైసిపి మూడు మాసాల ముందు నుంచే అనేక చర్యలు తీసుకుంది. ఇప్పటికే వాలంటీర్ల వ్యవస్థ ను పటిష్ఠం చేసుకున్న వైసిపి తదనంతరం సచివాలయ కన్వీనర్లను కూడా ఏర్పాటు చేసిన విషయం విధితమే. 50 గృహాలకు సంబంధించి అన్నీ వివరాలను నమోదు చేసుకున్న పాలక పార్టీ సంక్షమ పథకాలను దగ్గరుండి ఇప్పించే బాధ్యతలను వైసిపి సచివాలయ కన్వీనర్లకు అప్పజెప్పిందంటే ఆయా ప్రాంతాలలో పూర్తి స్థాయి పట్టును సాధించినట్లే. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే వీళ్ళు అదే పంథాను అమలు పరచాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.ప్రతి ఇళ్ళకు ఒక సాధికార కమిటీని ఏర్పాటు చేసి అందుకనుగుణంగా ఆ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తుంది. ఇటీవల కూడా చంద్రబాబు వాలంటీర్ల వ్యవస్థపై వ్యాఖ్యానించ

మిగతా 3వ పేజీలో

# షర్మిలతో కాంగ్రెస్‌కు పునర్‌వైభవం..!!



- పిసిసి పగ్గాలు చేపట్టిన షర్మిల
- కాంగ్రెస్ పోటీతో ఎవరికి లాభం
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చితే వైసిపికి లాభం
- ప్రతిపక్షాలకు గండి పడుతోందా..
- వైసిపి అసంతృప్తులకు గాలం
- షర్మిల రాకతో మారనున్న రాజకీయ సమీకరణం

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

రాష్ట్ర రాజకీయాలలలో సంచలనాలు నమోదు అవుతున్నాయి.రాష్ట్ర విభజన నేపథ్యంలో దశాబ్ద కాలంగా ఏపి ప్రజలు చీదరించుకున్న కాంగ్రెస్ మళ్ళీ జీవం పోసుకుంటోంది.ఏ కుటుంభం కారణంగా కాంగ్రెస్ శు ప్తావ్యవస్థకు చేరిందో అదే కుటంబం చేత మళ్ళీ పునర్వైభవం తీసుకొచ్చే విధంగా వ్యూహాత్మకంగా వ్యవహరించింది.రాష్ట్ర విభజనతో ఏపిలో ప్రజల ఆగ్రహించి పదేళ్ళు దూరం పెట్టారు.ఏపిలో బలమైన ప్రాంతీయ పార్టీలు వైసిపి, టిడిపి పాలనను చూసిన ఏపి ప్రజలు చూశారు. అసెంబ్లీలో రెండు పార్టీల వ్యవహారాన్ని చూసిన ప్రజలు మరో పార్టీ వాయస్ ఉండాలని భావిస్తున్నారు.ఈనేపథ్యంలో జనసేన లాంటి పార్టీలు ఉన్నా క్షేత్ర స్థాయిలో నడిపించే నాయక నిర్మాణం లేకుండా పోయింది. దీంతో మరో ప్రత్యామ్నాయ పార్టీ రావాల్సిన అవసరం ఉంది. ఈనేపథ్యంలో కాంగ్రెస్‌కు మళ్ళీ జవజీవాలు తీసుకువచ్చేందుకు పిసిసి పగ్గాలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయ, ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సోదరి వైఎస్ షర్మిలను కాంగ్రెస్ రంగంలోకి దించింది.వైఎస్ చరిస్మా జగన్ విజయానికి బాటలు వేసింది. ప్రజలు వైఎస్‌ను జగన్‌లో చూసుకున్నారు.గడిచిన

మిగతా 3వ పేజీలో

## తాళ్లూరి శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపిన మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట మండలంలోని యడవల్లి ఎస్సీ కాలనీకి చెందిన తాళ్లూరి శ్రీనివాసరావు గుండెపోటుతో సోమవారం రాత్రి పరమపదించారు. సమాచారం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుతాళ్లూరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మట్టిఖర్చులకు రూ. 10వేల నగదు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ ఆలా కోటేశ్వరావు, ఎంపీటీసీ మహంకాళి సుబ్బారావు, మహంకాళి వెంకయ్య, బొల్లు శ్రీకాంత్, వేల్పుల బుజ్జి, వేల్పుల సాంబయ్య, గాలి బుచ్చియ్య, మలిశెట్టి సుబ్బారావు, మలిశెట్టి రమేష్ తులం శివప్రసాద్ తదితరులు తాళ్లూరి శ్రీనివాసరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

## ఉరి వేసుకుని నిరసన



వినుకొండ, మేజర్‌న్యూస్

సురేష్ మహల్ రోడ్ లోని అంగనవాడి సమ్మె మంగళవారం నాటికి 36వ రోజుకు చేరింది. అంగన్వాడీలకు మద్దతుగా ఆమె ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు పి రూబెన్ మద్దతు తెలిపి మాట్లాడుతూ ప్రభుత్వం పండగులు యొక్క సంతోషాలు లేకుండా చేసింది అంగన్వాడీల నిద్రాహారాలు లేకుండా సమ్మె శిబిరాలలోని ఉంటున్నారు ఒక ఇంట్లో ఆడపడుచు కన్నీరు పెడితేనే ఇల్లు పాడవుతుంది అంటుంటారు మరి ఈరోజు ఇంతమంది మహిళలు కన్నీరు పెడితే మరి ఒకసారి ప్రభుత్వానిక సలహాలు ఇచ్చేవాళ్ళు ఆలోచించుకోవాలి అధికారులు కూడా బెదిరిస్తున్నారు ఉద్యోగాలు పోతాయి ఉద్యోగంలో చేరండి అని ఎవరైనా నెల మొత్తం పని చేస్తే 11 వేల 500 రూపాయలతో కుటుంబం ఎలా సాగుతుంది అని ఆలోచించారా ఈ వేళ సమ్మె లో ఉంటే ఎప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఎంతోకొంత పెంచుతారు వాళ్ల జీవితాలు బాగుపడతాయి అని ఎందుకు అనుకోరు అధికారులు ఇప్పటికైనా అంగనవాడీలు మన వాళ్లే కదా వీళ్ళతో మరి మీకు ఎలాంటి సంబంధం లేదా? అధికారుల ఆలోచించండి ఈ రోజు ప్రభుత్వాన్ని మొండి వైఖరిని అవలంబిస్తూ అంగన్వాడీలు ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదు అని తెలియజేస్తూ ఈరోజు ఉరి వేసుకుని నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే హనుమంత రెడ్డి సిఐటియు అంగనవాడి జిల్లా ట్రెజరర్ లక్ష్మీ ప్రసన్న ప్రాజెక్ట్ కార్యదర్శి జి పద్మ సెక్టార్ లీడర్స్ నిర్మల డి బీబులు రమాదేవి కార్యకర్తలు ఆయాలు అంగలకుదురు ఆంజనేయులు మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ దేవస్థానంలో పూజల్లో మల్లెల





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

ఆంజనేయస్వామి జన్మనక్షత్రం రోజును పురస్కరించుకుని పట్టణంలోని చౌత్రాసెంటర్‌లో ఉన్న శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, పంగులూరి వెంగళరాయుడు, దివ్వెల రత్తయ్య, మున్నలూరి శంకరరావు, హనుమాన్ బుక్‌షాప్ శ్రీను, శేషారెడ్డి, దామోదరరెడ్డి, ఒడుగూరి నారాయణ, సాపా సైదావలి, కోట నాగపూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పునీత వన చిన్నప్ప దేవాలయం తిరుణాళ్ల

నాదెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని తూబాడు గ్రామంలో ఉన్న పునీత వన చిన్నప్ప దేవాలయం(ఆర్.సి.ఎం చర్చి) వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తిరుణాళ్ల మహో త్సవం సోమవారం ఘనంగా జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు సోమ వారం రాత్రి తిరణాళ్ల మహోత్సవానికి హాజర య్యారు. ఫాదర్ మెల్కియోర్ రాజు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజలం దరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని దేవుణ్ణి ప్రార్థించి నట్లు పేర్కొన్నారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన చర్చి వార్షికోత్సవంలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొంద టం తనకు ఎంతో సంతోషంగా ఉంద న్నారు. ప్రతి మానవుడికి ఆధ్యాత్మికత ఎంతో అవస రమని.. ఆధ్యాత్మికత మానసిక ప్రశాంతతతో పాటు మనిషిని సన్మార్గంవైపు నడిపిస్తుందన్నారు. ప్రజలం



దరూ ఐకమత్యంగా .. ఉండాలని.. కుల, మతాలకు అతీతంగా జీవించాలని పేర్కొన్నారు. ఎంపీపీ తలతోటి రాణి రత్తయ్య, మండల వైఎస్ ఆర్ సీపీ అధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, గాలి బుచ్చయ్య, మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పంగులూరి వెంగళరాయుడు, మాజీ సర్పంచ్ నర్రా వీరయ్య, నర్రా నాగరాజు,ఏరువ సుందరరెడ్డి, ఉయ్యూరు చిన్నపరెడ్డి, బూర్లు, కోట నాగ పూర్ణచంద్రరావు, కేశం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో అగ్రిగోల్డ్ ఏజెంట్ శ్రీనివాసరావు మృతి

మాచర్ల, మేజర్‌న్యూస్



గుండెపోటుకు గురై అగ్రిగోల్డ్ ఏజెంట్ యెనిగండ్ల శ్రీనివాసరావు(54)మృతి చెందిన సంఘటన మండలంలోని కంభంపాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుని కుమారుడు వెంకటేష్ వివరాల ప్రకారం 2005 నుండి సుమారు10 సంవత్సరాల పాటు తన తండ్రి అగ్రిగోల్డ్ ఏజెంట్ గా పనిచేశాడన్నారు. అయితే అగ్రిగోల్డ్ సంస్థ పేరిట వేలాదిమంది ఏజెంట్లను సమకూర్చుకొని కోట్లాది రూపాయలు వసూళ్లకు పాల్పడిన అగ్రిగోల్డ్ యాజమాన్యం 2015 లో ఒక్కసారిగా బోర్డు తిప్పేసిందన్నారు. అప్పటి నుండి తమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలంటూ ఖాతాదారులు ఇంటి చుట్టూ తిరుగుతున్నారన్నారు. మాట కోసం కూలినాలి చేసుకుంటూ వచ్చిన డబ్బులను కొంతమంది ఖాతాదారులకు మేమే జమ చేస్తున్నామని, అయినా అప్పు తీరకపోవడంతో తన తండ్రి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడన్నారు. గ్రామస్తుల డబ్బుతోపాటు కొంత సొంత నగదును కూడా సంస్థలో డిపాజిట్ చేశామన్నారు. అగ్రిగోల్డ్ సంస్థ చేతులెత్తేసి సుమారు 8 ఏళ్లయినా డబ్బు తిరిగి ఇవ్వటం లేదని, వృద్ధాప్యం కోసం దాచుకున్న సొంత డబ్బును కూడా కోల్పోయామని ఇటీవల తరచూ అంటూ బాధపడుతూ మంచం బాట పట్టాడన్నారు. ఈ క్రమంలోనే తీవ్ర మనస్థాపంతో సంక్రాంతి పండుగ నాడు గుండెపోటుకు గురై ప్రాణం విడిచినట్లు తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బంది పడుతున్న తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మృతునికి భార్య బ్రహ్మరాంబ ముగ్గురు మగ సంతానం ఉన్నారు.

## అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు ఇరుముడి మహోత్సవంలో మల్లెల రాజేష్‌నాయుడు

◆పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో పూజలు

◆శబరిమల యాత్రకు బయలుదేరిన మాలధారణ చేసిన స్వాములు ఆశీర్వాదం అందుకున్న రాజేష్



చిలకలూరిపేట మేజర్ న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని గడియారస్తంభం సెంటర్‌లో ఉన్న పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో అయ్యప్ప మాలధారణ చేసిన స్వాముల ఇరుముడి మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. అన్నపరెడ్డి సురేష్(చిన్నా గురుస్వామి) స్వాముల ఇరుముడి కార్యక్రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారికి పూజలు నిర్వహించి శబరిమల యాత్ర బయలుదేరుతున్న స్వాముల ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, పంగులూరి వెంగళరాయుడు, సాపా సైదావలి, ఊసా రమేష్, కోట నాగపూర్ణచంద్రరావు, 26వ వార్డు కౌన్సిలర్ చెంబేటి భారతి, పండబ్బాయి, లంకా శ్రీనివాసరావు, కురుమినెల్లి శ్రీనివాసరావు(కె.ఎస్.ఆర్) చిటికల శ్రీను, అన్నపరెడ్డి నాగేశ్వరరావు, గొర్లి శ్రీనివాసరావు, గడి శ్రీనివాసరావు, పిన్నింటి జగదీష్, సంగిరెడ్డి ఉపేంద్ర, ధనుకోటి, పిన్నింటి శ్రీనివాసరావు, పిన్నింటి సాయి, మీసాల ప్రకాష్, మీసాల లక్ష్మణ, బొంతు రామారావు, గంట్యాల భద్రయ్య, దన్నాన గణేష్, పప్పుల మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 500రోజులు పూర్తి చేసుకున్న..అన్నా కాంటీన్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం నందు గల అన్నా కాంటీన్ 500రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా యువ నాయకులు మన్నెం శివనాగ మల్లేశ్వరావు ఆధ్వరం లో అన్నదానం చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీ నారాయణ విచ్చేసారు. ఈ కార్యక్రమం లో కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ... పేదలకు అన్నదానం చేస్తున్న మల్లిబాబుని అభినందించారు. అలాగే ఈజగన్ ప్రభుత్వం లో పేదలకు కడుపు నింపే అన్నా కాంటీన్ లు మూసివేయడం దారుణమని, చంద్ర బాబు నాయుడు ప్రవేశ పెట్టిన 5రూపాయలకే భోజనం ఎంతో మంది పేదప్రజల ఆకలి తీర్చిం దని, తెలుగుదేశం- జనసేన కూటమి ప్రభుత్వం రాగానే మళ్ళీ అన్నా కాంటీన్ నిర్వహిస్తామని తెలియజేసారు. తరువాత ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం బహుమతిగా అందజేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూంది రాకేష్, మండల పార్టీ అధ్యక్షులు అళ్ల అమరేశ్వ రావు, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, ఎన్నారై కో-ఆర్డినేటర్ మాగులూరి భాను, పార్లమెంటు ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి అళ్ళ సాంబయ్య, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, రాజుపాలెం మండల నాయకులు వడ్డంపూడి పవన్, మాజీ వైస్ -ఎంపీపీ రావిపాటి మధుబాబు, పట్టణ తెలు గు మహిళా అధ్యక్షురాలు యెల్లినేడి లక్ష్మి తులసి, బోడేపూడి రాజేశ్వరి, శనగపూల నరసింహారావు, కట్టా రమేష్, పచ్చ సుధీర్, కటకం రామకృష్ణ, ఆతుకూరి నాగేశ్వరరావు, పూజల కోటయ్య, నోము ల రమణ, జానీ బాబు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు .

## ప్రత్యర్థి పార్టీల 'కేడర్'పై ఫోకస్..!!

(మొదటి పేజీ తరువాయి)

విధానాన్ని బట్టి చూస్తే కావాలనే చంద్రబాబు వ్యూహాత్మకంగా వాలంటీర్లపై అనుచిత వాఖ్యలు చేసినట్లుగా అనిపిస్తుంది.అయితే పార్టీ పరంగా అలా ఉన్నప్పటికీ ప్రత్యర్థులను నైతికంగా దెబ్బకొట్టాలంటే త్రపత్యర్థి పార్టీల బూత్ కన్వీనర్లను తమ వైపుకు తిప్పుకుంటే వారి దగ్గర ఉన్న సమాచారం మొత్తం తీసుకుని త్ర్యర్థి పార్టీల వ్యూహాలకు ప్రతివ్యూహాలను రచించవచ్చు.

**15 ఏళ్ళ క్రితం ఊరు విడిచి వెళ్ళినా ఇంకా వారి ఓట్లు:**

15 ఏళ్ళ క్రితం ఊరు విడిచి వెళ్ళిన వారి పేర్లు కూడా ఇంకా ఓటర్ లిస్టులో ఉందంటే అధికారులు ఏ విధంగా పనిచేస్తున్నారో అర్థం మవుతోంది. ఇప్పటి వరకు అలాంటి ఓట్లు ఎందుకు తొలగించలేదన్న భావన వ్యక్తమవుతోంది.ఆయా ప్రాంతాలలో వార్డులలో ఉన్న రాజకీయ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాటిని ఉంచమని కోరినప్పటికీ అధికారులు వాటినితీసి వేయాల్సిన అవసరంఉంది. దీనిపై రెవిన్యూ అధికారుల దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ఒక్కొక్క సమయంలో ఆ ఓట్టే గెలవాటానికి నాంధి కావచ్చు. ఈ నేఫథ్యంలో ప్రధాన పార్టీలు ఇలాంటి రాజకీయాన్ని ఆమోదించకూడదు.

**మొదలైన ఓట్ల రాజకీయం:**

ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఓట్లు కీలకం కానున్నాయి. ఈ తరుణంలో పోల్ మేనేజ్మెంట్ నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇటీవల దొంగ ఓట్లు అధికంగా ఉన్నాయని వాటిని తీసివూయాలని టిడిపి ఎన్నికల కమీషన్ను ఆశ్రయించింది. గతంలో టిడిపి చేసిన పనులను మేమెందుకు చేస్తామని సాక్షాత్తు చంద్రబాబు నియోజకవర్గం కుప్పంలోనే సుమారు 30 నుంచి 40 వేల దొంగ ఓట్లను తీసి వేయడం జరిగిందని వైసిపి ఆరోపిస్తుంది. దీంతో ఎన్నికల కమీషన్ చర్యలు దిగింది. ఇటీవల అన్నఈ జిల్లా కలెక్టర్లతో సమావేశం అయిన ఎన్నికల కమీషన్ ఎన్నికల జాబితా నిష్పక్షపాతంగా ఉండాలని సూచించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారు. అన్నీ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## షర్మిలతో కాంగ్రెస్‌కు పనర్‌వైభవం..!!

(మొదటి పేజీ తరువాయి)

నాలుగున్నర ఏళ్ళ పాలనలో జగన్మోహనరెడ్డినే ఎక్కువగా గుర్తు పెట్టుకునే విధంగా మారింది.అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వైఎస్ రాజశేఖరరెడ్డిని మరిపింపజేశారు.ఫలితంగా వైఎస్ రాజశేఖరెడ్డి కంటే వైఎస్ జగన్మోహనరెడ్డినే గుర్తుంచుకునే విధంగా చేయగలిగారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తిరుగలేని ఆధిపత్యాన్ని కనబరుస్తున్న వైసిపిని ఢీకొట్టాలంటే అందరూ కలికట్టుగా వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఈ తరుణంలో టిడిపి, జనసేన కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. 2019 లో చేసిన తప్పు చేయకుండా కలిసి పోటీ చేయాలని భివిస్తున్నారు. ఒక్కక్కరుగా పోటీ చేస్తే ప్రభుత్వ వ్యతిరే ఓటు చీలిపోయి వైసిపికి అనుకూలంగా మారుతుందన్న భావనతో పోటీ చేయాలని జనసేన. టిడిపి భావించాయి. ఈనేపథ్యంలో వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్‌కు మళ్ళీ పూర్వవైభవం వచ్చే విధ:గా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలితే వైసిపికి లాభం ఉంటుందని భాదటవిస్తున్నా నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చే అవకాశం ఉంది. కాగా, జనసేన, టిడిపి పెట్టుకున్న ఆశలు గల్లంతు అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ కూడా పోటీ చేస్తే భ్రుత్వ వ్యతేక ఓటు చీల్చడం ఖాయమని ఫలితంగా ప్రతిక్షాల విజయావకాశాలకు గండిపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**వైసిపి అసంతృప్తులకు గాలం:**

వైసిపిలో సీటు రాకపోవడంతో అసంతృప్తిగా ఉన్న వైసిపి నేతలను తమవైపుకు తిప్పుకునేందుగా కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది.వైసిపిలో ఉన్న నేతలు 80శాతం కాంగ్రెస్ నుంచి వచ్చిన వారే. ఈతరుణంలో కొందరు నేతలు టిడిపి వైపు చూడకుండా కాంగ్రెస్ వైపు చూసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గ్రామంలో అయినా 10 శాతం సాంప్రదాయ ఓటు బ్యాంకు కలిగి ఉన్న కాంగ్రెస్‌కు పోటీ చేస్తున్న వారికి కూడా ఇబ్బంది లేకుండా ఓటు బ్యాంకు ఉంది. అలాంటి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అనేక హామీలతో అందరిని పార్టీలోకి ఆహ్వానించే అవకాశం ఉంది. ఈ తరుణంలో వైసిపిపై అసంతృప్తి ఉన్నా ,టిడిపి వైపు వెళ్ళలేని వారు కాంగ్రెస్‌కు వెళ్ళే అవకాశం ఉంది. ఇలాంటి తరుణంలో పిసిసి ఎక్కువగా ఉంటుంది.తమ వాయస్‌ను వినిపించాలంటే ప్రాంతీయ పార్టీలలో ఆ అవకాశం ఉండదు. జాతీయ పార్టీఅయిన కాంగ్రెస్‌లో అధిక ప్రజాస్వామ్మం, వాక్ సాతంత్ర హక్కుఉ ఉంటుంది.దీంతో కాంగ్రెస్ వైపే నేతలు మెగ్గు చూపే అవకాశం ఎక్కువగా ఉంది.

**వైఎస్ షర్మిల రాకతో మారుతోన్న రాజకీయ సమీకరణం:**

వైఎస్ షర్మిల రాకతో రాష్ట్ర రాజకీయాలు మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.పిసిసి పగ్గాలు చేపట్టిన వైఎస్ చర్మిలా వైసిపి అసంతృప్తులకు గాలం వేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.పదేళ్ళ క్రితం జాల్లిలో తిరుగుతేని ఆధిపత్యాన్ని కనబరిచిన కాంగ్రెస:ఎ పూర్వవైభవం కోసం మళ్ళీ జూలు విదిల్చే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ చైతన్య ఎక్కువగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచే వైఎస్ షర్మిలా తన ప్రస్తానాన్ని సాగించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ నేతలు రూట్ మ్యాప్ కూడా తయారు చేసే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది.

## టీడీపీ నాయకులపై వైసీపీ కార్యకర్తలు దాడిని ఖండించిన జీవి





**వినుకొండ మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులపై నియోజకవర్గంలో దాడులు పడిగా మారిందని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీవాన్యాలు అన్నారు. గతంలో బస్టాండ్ సమీపంలో జరిగిన దాడులలో టిడిపి నాయకులకు తీవ్ర గాయాల హాస్పిటల్ లో పాలైన నాయకులపై కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వారిపై చిన్న చిన్న కేసులు పెట్టి వారికి కల్పించిన కారణంగానే నేడు దాడులు పునరావృతం అవుతున్నాయని అప్పుడు వాటిని ఖండించి దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించి ఉంటే నేడు ఈ పరిస్థితి ఉండేది కాదని ఆయన దుయ్య పట్టారు. జిల్లా ఎస్పీ దానికి పోలీస్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరించిన

**దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలి**

కారణంగానే ఇటువంటి పరిస్థితులను భయభ్రాంతులకు గురిచేసి రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందాలని స్థానిక ఎమ్మెల్యే చూస్తున్నారని దానిని ప్రజలు తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కియాశీలకంగా ఉన్న తెలుగుదేశం నాయకులపై రౌడీ షీట్లు ఓపెన్ చేయిస్తూ రానున్న ఎన్నికలలో వారిని అడ్డు తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని నాడు నేడు రెండు పరిస్థితులలో కూడా టిడిపి నాయకుల పై దాడులు జరిగిన పోలీసు యంత్రాంగం పట్టించుకోని కారణంగానే దాడులు కొనసాగుతు న్నాయని తెలిపిన ఆయన దాడికి పాల్పడిన వారిపై కఠినంగా శిక్షలుంచాలని కోరారు. వైద్యశాలకు తీసుకెళుతున్న సమయంలో కూడా మూకుమ్మడి దాడి చేయడమేమిటిని ప్రశ్నించిన ఆయన ఈరోజు ఒకరు రేపు ఒక వారొకరు రాజకీయాల్లో ఉంటారని అందుకోసం సామాన్య ప్రజలను బలి చేయవద్దని తెలిపిన జీవి వైసిపి కార్యకర్తలు కూడా గుర్తుంచు కోవాలని దాడులకు ప్రతి దాడులు మంచిది కాదని తెలిపిన ఆయన పచ్చగా ఉన్న ప్రాంతాలలో చిచ్చులు పెట్టుకుని కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొనగా వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరిశీలించి భరోసా ఇచ్చారు.





## జిల్లాలో కోడి పందాలు నిషిద్ధం

### కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో కోడిపందేల నిర్వహణను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ, ఆర్డిఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులతో సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం %ఔూ%.నెం. 320/2014 మరియు 177/2016 తేదీ26.12.2016 న జారీ చేసిన ఆదేశములు, %ఔూ%.నెం. 10/2024 తేది 10-01-02024 ద్వారా జారీ చేసిన తాజా అదేశములు ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టూ యానిమల్ యాక్ట్ 1960 మరియు 1974 యాక్ట్ లోని నిబంధనలు పకడ్బందీగా అమలు చేసి జిల్లాలో కోడి పందాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. కోడిపందాలు జరగకుండా పర్యవేక్షించేందుకు మండల, డివిజన్ స్థాయి కమిటీల ఏర్పాటు చేస్తూ జనవరి 10వ తేదీన ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందన్నారు. ప్రతి మండలానికి తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కానిస్టేబుల్, జీవ రక్ష సంఘం, జంతు సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక బృందాలను ఎర్పాటు చేయటం జరగిందన్నారు. కోడిపందాల విషయంలో గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పు పకడ్బందీగా అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. సరైన చర్యలు తీసుకొనని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోడిపందాల నిషిద్ధానికి సంబంధించి అనుమానాస్పద వ్యక్తులను బైండ్ ఓవర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, 144 సెక్షన్ ను అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ఆదేశాలు జారీ చేశారు. గౌరవ హైకోర్టు వారి ఆదేశాలు తూచా తప్పక పాటించాలన్నారు.

## 'ముక్కనుమ' నాడు సావిత్రి గౌరీదేవి వ్రతం చేస్తే మంచిదే




గుంటూరు, మేజర్ న్యూస్ : కనుమ మరుసటి రోజుని 'ముక్కనుమ' గా పిలుచు కుంటూ వుంటారు. ఈ రోజున కొన్ని ప్రాంతాల్లో బొమ్మల నోము( సావిత్రి గౌరీ నోము) చేస్తారు. సావిత్రి గౌరీదేవి వేదమాత. ఈ దేవతను గూర్చి వరహా, బ్రహ్మవైవర్త, పద్మ పురాణాలు, దేవీ భాగవతం వివరిస్తు న్నాయి. స్త్రీలు వివాహమైన తొలి కనుమ మరుసటి రోజుని 'ముక్కనుమ' గా పిలుచుకుంటూ వుంటారు. ఈ రోజున కొన్ని ప్రాంతాల్లో బొమ్మల నోము( సావిత్రి గౌరీ నోము) చేస్తారు. సావిత్రి గౌరీదేవి వేదమాత. ఈ దేవతను గూర్చి వరహా , బ్రహ్మవైవర్త , పద్మ పురాణాలు , దేవీ భాగవతం వివరిస్తున్నాయి. స్త్రీలు వివాహమైన తొలి సంవత్సరం ఈ నోమును తొమ్మిది రోజులు చేయాలి. దేవిని తొమ్మిది రోజులు పూజించి తొమ్మిది పిండివంటలతో రోజూ నివేదన చేసిన పిదప ఆ మట్టి బొమ్మలను పుణ్య తీర్థ మందు నిమజ్జనం చేస్తారు. ముక్కనుమ నాడు సావిత్రి గౌరివ్రతం చేసే మహిళలకు దీర్ఘ సుమంగళీ ప్రాప్తం చేకూరుతుందని విశ్వాసం. వివాహం కావలసిన కన్నెపిల్లలు కూడా ఈ బొమ్మల నోములో పాల్గొంటూ వుంటారు. ముత్తయిదువులను పేరంటానికి పిలిచి , మట్టిబొమ్మల మధ్య పసుపు గౌరీదేవిని వుంచి పూజిస్తారు. అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పిస్తూ ముత్తయిదువులకు పండ్లు , తాంబూలం వాయనంగా ఇస్తారు. ఈ విధంగా గౌరీదేవిని ఆరాధిస్తూ బొమ్మలనోము చేయించడం వలన సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని అంటారు. కన్నెపిల్లలకు సద్గుణ సంపన్నుడైన యువకుడు భర్తగా లభిస్తాడని విశ్వసిస్తుంటారు. ఇలా ముక్కనుమ కూడా ఈ బొమ్మల నోము ద్వారా కోరిన వరాలను ప్రసాదిస్తూ తనదైన ప్రత్యేకతను ఆవిష్కరిస్తూ వుంటుంది.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు








వినుకొండ, మేజర్‌న్యూస్

సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని 32వ వార్డు విష్ణుకుండి నగర్లో కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, తెలుగు యువత ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలకు అత్యధిక సంఖ్యలో యువతులు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతి లు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా చితిరాల వల్లి, జవ్వాజి సువర్ణలక్ష్మి, కజ్జయం విజయలక్ష్మి వ్యవహరించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు వారు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ముగ్గులు మన సంస్కృతికి ప్రత్యేక అని అన్నారు. సృజనాత్మకత, ప్రతిభను చాటేలా యువతులు మహిళలు చాలామంది ముగ్గులు వేశారని ఆయన కొనియాడారు. ముగ్గుల పోటీలు నిర్వహించిన 32 అవార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, విష్ణుకుండి నగర్ నిర్వాహకులు, తెలుగు యువత సభ్యులను ఆయన అభినందించారు. యువతులు, మహిళలు వేసిన ముగ్గులను జీవి దంపతులు పరిశీలించారు. ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన వారికి ప్రథమ బహుమతి (ఫ్రిడ్జ్), ద్వితీయ బహుమతి (వాషింగ్ మిషన్), తృతీయ బహుమతి (మిక్సీ), నాలుగో బహుమతి (సీలింగ్ ఫ్యాన్), ఐదవ బహుమతి (ఐరన్ బాక్స్) ప్రకటించారు. చుక్కల ముగ్గు విభాగంలో వి. నాగజ్యోతి, (ప్రథమ), డి. శైలజ (ద్వితీయ), కె.దుర్గా దేవి (తృతీయ), కె.లీలావతి (నాలుగవ), జి. కావేరి (ఐదవ) స్థానాల్లో విజేతలగా నిలిచారు. ఆర్ట్ ముగ్గులు విభాగంలో ఏ. ప్రణీత (ప్రథమ), ఈ శ్రీదేవి (ద్వితీయ), జి. రజిని(తృతీయ), ఎం.రాజేశ్వరి (నాలుగవ), దుర్గా భవాని (ఐదవ) విజేతగా నిలిచారు. విష్ణు గుంట నగర్ ప్రత్యేక ముగ్గుల పోటీల్లో డి .భానులక్ష్మి (ప్రథమ), జి. నాగమణి (తృతీయ), హేమరోపతి (నాలుగవ), రాఘవేంద్ర (ఐదవ) విజేతలగా నిలువగా జీవి ఆంజనేయులు దంపతులు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, యువతులకు, బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి దంపతుల తో పాటు ముగ్గుల పోటీ నిర్వహణకు ప్రోత్సహించిన పెద్దలు ఐఏఎస్ అకాడమీ ఎండి పారా లక్ష్మయ్య, గండమనేని వెంకయ్య, పెమ్మసాని నాగేశ్వరరావు, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, వంకాయలపాటి పేరయ్య, మీసాల అంజయ్య, గంగినేని చంద్రశేఖర్, న్యాయవాదులు రామకోటేశ్వరరావు, జ్ఞానేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు, మిలటరీ వెంకట్రావు, పివీ సురేష్ బాబు, షమీంఖాన్, ఆయుబ్ ఖాన్, దస్తగిరి తదితరులు పాల్గొని పోటీలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులను వారు ఘనంగా సన్మానించారు.

## ఆడపడుచులకు అన్నగా బొల్లా పండుగ కానుక:గిరిబాబు



వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గం లోని ఆడపడుచులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో మీ అన్న గా చిరు కానుక అందించటమే శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు ఉద్దేశం అని, శాసనసభ్యులు తనయుడు యువ నాయకులు బొల్లా గిరిబాబు తెలిపారు. జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని ప్రతి ఒక్క అక్కాచెల్లెమ్మలకు పండుగ కానుక ను అందించటమే ప్రధాన ఉద్దేశం అని గిరిబాబు తెలిపారు. వారు మాట్లాడుతూ, సంవత్సరం లో తొలి పండుగ పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ సందర్భంగా వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి అడపడుచులకు అక్కాచెల్లెలు గా భావించి పండుగకు కానుక గా చీర పంపిణీ చేయటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పండుగ అందరూ ఎంతో సాంప్రదాయ పద్ధతిలో జరుకుంటారని, రైతులందరికీ ఈ పండుగ ప్రధానమైనదని, అన్నారు. ఆ భగవంతుడి చల్లని దీవెనలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మన స్పూర్తిగా కోరుకుంటూ, ముందుగా అందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.

## బిట్ర బ్రహ్మాన్ని పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణం,32వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ నాయకులు బిట్రా బ్రహ్మం ఆరోగ్య నిమిత్తం వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పిన మాజీ మంత్రి ప్రత్తిపాటి ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రమణ పలువురు నాయకులు విచ్చేశారు.

# మకర జ్యోతి ప్రజ్వలనలో మక్కెన







వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణం లోని మార్కాపురం రోడ్డు లో గల అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ మకర జ్యోతి దర్శనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొనగా, ఆలయ చైర్మన్ గుడివాడ గురునాథం ఆధ్వర్యంలో భారీ 18 కిలోల మకర జ్యోతి ప్రజ్వలనం నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాల్గొన్న గుడి కార్యక్రమాల దాతలకు భక్తుల సమక్షంలో ఎర్రం శెట్టి జయరావు దద్దాల వెంకట్రావు కనిగండ్ల అనంత రామకోటేశ్వరరావు మక్కిన చేతుల మీదగా ఘనంగా దుశ్శాలువులతో పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి ఆలయంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి తప్పనిసరిగా పాల్గొంటున్నామని ఆయన అన్నారు మరియు భక్తుల కొరకు ప్రత్యేకంగా తయారు చేయించిన కదంబం ప్రసాదం వీరి చేతుల మీదగా అందజేశారు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుడివాడ గురునాథం చింత ఆదిరెడ్డి పోట్ల రాధాకృష్ణమూర్తి వెంకటరెడ్డి ఎలిశెట్టి నరసింహారావు పాపసాని బ్రహ్మయ్య రెడ్డి వెంకటరత్నం గాలి నాగేశ్వరరావు దారం అంజిరెడ్డి తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన కన్నా





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గం, మండల కేంద్రమైన రాజుపాలెం లో సంక్రాతి పర్వదినం సందర్భంగా జరిగిన నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలలో భాగంగా మహిళలకు, మాజీ మంత్రి వర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మి నారాయణ బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి పోలూరి తిరుపతమ్మ, రెండవ బహుమతి నంబూరి వెంకటరమణ, మూడవ బహుమతి అర్వపల్లి, నాల్గవ బహుమతి పగడాల రాజి లకు బహుమతులను అందజేశారు. పాల్గొన ప్రతి మహిళలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగం రాజా, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వాసా వెంకటేశ్వర్లు, మాజీ మండల కమిటీ చైర్మన్ నర్రా బాబురావు, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి వెంకట స్వామి, కేదార రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మండల పరిధిలో....**

సత్తనపల్లి మండలం పరిధిలోని రెంటపాళ్ళ గ్రామంలో సంక్రాతి పర్వదిన సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. తెలుగుదేశం- జనసేన పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొని గెలుపొందిన వారికీ బహుమతులు ప్రదానం చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మి నారాయణ, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు, జనసేన గుంటూరు పశ్చిమ నియోజక వర్గ నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... మహిళలను ప్రోత్సహించడానికి చేసిన కార్యక్రమాలు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, రెంటపాళ్ల గ్రామస్తులు ఇంత ఆదరణ ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొక్కపాటి రామచంద్ర రావు, కోమటి నేని శ్రీనివాసరావు, పూజల వెంకట కోటయ్య, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**టిడిపి తీర్థం పుచ్చుకున్న 100 కార్యకర్తలు**

సత్తెనపల్లి పట్టణం, 3వవార్డు నందు కేతావత్ శంకర్ నాయక్, కాట్రోతూ పురుషోతం నాయక్ ఆధ్వర్యంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 100 మంది మాజీ మంత్రి వర్యులు, సత్తెనపల్లి ని యోజకవర్గం అభ్యర్థి కన్నా లక్ష్మి నారాయణ సమ క్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. వారిని హృ దయపూర్వకంగా కండువా కప్పి "కన్నా" ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్య క్షులు కటకం రామకృష్ణ, సెక్రటరీ జానీ బాబు పార్లమెంటు ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీని వాస రావు, మాజీ మున్సిపల్ వైస్- చైర్మన్ అతు కూరి నాగేశ్వరావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపా ధ్యక్షు లు గుంటూరు ఆశీర్వాదం, నియోజకవర్గ మైనార్టీ సెల్ కన్వీనర్ రాంబో బుడే, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు బలిజేపల్లి సురేష్, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్‌వెంకటకోటయ్య,పార్టీనాయకులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు క్రీడలు

## డాక్టర్ పారా లక్ష్మయ్య వెల్లడి - ఘనంగా సంక్రాంతి క్రీడా పోటీలు



నూజెండ్ల మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు గురువులు విద్యార్థులను ప్రోత్సహించాలి డాక్టర్ పార వెంకటలక్ష్మయ్య తల్లిదండ్రులు గురువులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు, ఆసక్తిని గమనించి ప్రోత్సహించడం ద్వారా సమాజానికి ఉత్తమమైన పౌరులను అందించినట్లు అవుతుందని డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య అన్నారు. మండలంలోని పాతరెడ్డి పాలెం గ్రామంలో సోమవారం మేము సైతం పాతరెడ్డిపాలెం సర్వీసెస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పాఠశాల 7వ వార్షికోత్సవం, సంక్రాంతి సంబరాల ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ముఖ్య అతిథిగా పాల్గొన డాక్టర్ పార వెంకట లక్ష్మయ్య అందజేశారు. ఈ సందర్భంగా పారా వెంకట లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులు విద్యార్థులలో నెలకొన్న నైపుణ్యాలను సామర్థ్యాలను తెలుసుకునేందుకు గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. కబడ్డీ పోటీలలో 35 జట్లు పాల్గొనగా బుర్రిపాలెం టీమ్ మొదటి బహుమతి, రవ్వవరం గ్రామానికి చెందిన ప్రభావతి ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు.

# వైభవంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వార్ల తెప్పోత్సవం





చిలకలూరిపేట మేజర్‌న్యూస్: సంక్రాంతి వేడుకలలో భాగంగా యడ్లపాడు మండలం జాలాది గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల తెప్పోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియో జకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారిని సేవించారు. గ్రామానికి విచ్చేసిన రాజేష్ నాయుడుకి మండల పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. యడ్లపాడు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఘంటా శంకర్, మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్, నాయకులు పంగులూరి వెంగళ రాయుడు, కల్లూరు విజయకుమార్, కల్లూరి హరిబాబు, కల్లూరి బుల్లబ్బాయి, ఘంటా శివరామకృష్ణ, ఘంటా రాము, ఘంటా చంద్రశేఖర్, ఘంట శ్రీనివాసరావు, రావిపాటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేదు: జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కారంపూడి మండలంలోని కాకవానిపాలెం గ్రామ శివారులో సోమవారం సంక్రాంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ టిడిపి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సామాన్య ప్రజలకు న్యాయం లేదు అని అన్నారు. అలాగే రాష్ట్రమంతా మాదకద్రవ్యాలతో నిండి పోయిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని వారు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలను చంద్రబాబునాయుడు ఆదరిస్తారు. అన్ని వర్గాలకు చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అన్ని వర్గాలకు అభివృద్ధి :మామిడి రవి



రెంటచింతల మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలు అభివృద్ధి బాట పడతాయని తెదేపా మాచర్ల నియోజకవర్గ ఎస్సీ అధ్యక్షుడు మామిడి రవి అన్నారు. మండల పరిధిలోని పాలువాయి గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన గ్రామ బూత్ కన్వీనర్ జొన్నలగడ్డ మరియదాసుతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారంటీలపై గుర్తించిన కరపత్రాలు పంపిణీ చేశారు.అనంతరం మినీ మేనిఫెస్టోపై ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి మరిచి ప్రజలపై పెత్తనం చెలాయిస్తోందన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయాయన్నారు.తెదేపా అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలవుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్య మంత్రి అయితేనే యువతకు ఉపాధి లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో తెదేపాను ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే ఉంటా

## యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: ముఖ్యంగా కొంతమంది ఆయా నియోజకవర్గాల్లో తమకు పోటీ అని భావించిన నాయకులపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని టీడీపీ, జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి గురజాల నియోజకవర్గం నుండి పోటీ చేసినా.. ఓడిపోతామనే భయంతో యరపతినేని శ్రీనివాసరావు ఉన్నాడని.. అతనికి టీడీపీలో పరపతి తగ్గిపోయిందని ప్రచారం చేస్తున్నారు. దీనిపై ఆయన స్పందించారు. కొంతమంది కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో వైసీపీ పార్టీ ఇలా ప్రచారం చేస్తుందని ఫైర్ అయ్యారు. అలాగే తన ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. పుట్టింది టీడీపీ కోసమే. చనిపోయేది టీడీపీ కోసమే అని చెప్పాడు.

# బైకు దొంగ అరెస్టు



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు ప్రదేశాల్లో బైకులు దొంగిలిస్తున్న కత్తి రాంబాబు అనే బైకు దొంగని గ్రామీణ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అతని వద్దనుంచి రూ.4 లక్షల విలువచేసే 8 హీరో గ్లామర్ బైకులను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఇర్మియా, చైతన్య కానిస్టేబుళ్లను ఎస్సై జి.రవికృష్ణ అభినందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పశువులను ఆరాధించటమే కనుమ ఉద్దేశం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పశువులను ఆరాధించటమే కనుమ పండుగ ఉద్దేశమని డా. ముప్పాళ్ల హనుమంతరావు అన్నారు. పండుగ సందర్భంగా వారి గృహంలోని గోవులను పూజిస్తున్న సందర్భంగా వారు మాట్లాడారు. మనిషి ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే కష్టపడి పనిచేయాలని, అందుకు పాడి, పంటలే సరైన ఉపకరణాలని డా.ముప్పాళ్ల అన్నారు. కేవలం కష్టపడి పనిచేసి పాడి, పంటలు అభివృద్ధి చేయటం ద్వారానే తన దరిద్రం పోగొట్టుకుని సుఖ శాంతులతో ఉంటారని ఆయన అన్నారు. అదే ప్రతిపాధికగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ చేసుకునే సాంప్రదాయం వచ్చిందన్నారు. ఆ సంప్రదాయం కొనసాగిస్తూ వారి గృహంలో గోమాతలను పెంచి పోషిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు పలువురు అతిథులు వున్నారు.



# రాష్ట్రీయం

## రౌండప్ 2023



- బాపట్ల సమీపంలోని ముత్తాయపాలెం అటవీ ప్రాంతంలో అత్యంత అరుదైన గ్రేహార్డ్ బిల్ పక్షి కనిపించింది. పాకిస్థాన్‌లోని పంజాబ్, మనదేశంలోని హిమాలయాలలో ఈ పక్షి ఎక్కువగా కనిపిస్తుంది.
- వరలక్ష్మి అనే పత్తి వంగడాన్ని సృష్టించిన కె.పాపారావు మరణించారు. ఈయన కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా సింగనూర్‌లో స్థిరపడ్డ తెలుగు సంతతి ఆదర్శ రైతు.
- వైయస్ఆర్ జిల్లా మైదుకూరు మండలం పిచ్చిరెడ్డి పల్లె సమీపంలో తొమ్మిదవ శతాబ్దం నాటి వీరగల్లు లభించింది. ఈ శాసనంలో యువకునితో పాటు ఒక కుక్క కూడా ఉంది. గోసంపద పరిరక్షణలో పులి దాడిలో మరణించిన యువకునికి సంస్మరణగా దీనిని ఏర్పాటు చేశారని భావిస్తున్నారు.
- రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ వాటాగా వచ్చిన నిజాం కాలం నాటి తొలితరం బస్సు దక్కన్‌క్వీన్‌ను విజయవాడ ఆర్‌టిసి బస్టాండ్‌లో ఉంచారు.
- తిరుపతిలోని వినాయక్ సాగర్ సమీపంలో నిర్మించిన దేశంలోకెల్లా పెద్దదైన మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించారు.
- తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ పబ్లికేషన్‌ను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. 2011 నాటికి తెలం గాణ మొత్తం జనాభా 3,50,03,674. జనాభాపై ఏర్పాటైన జాతీయ కమిషన్ అంచనాల ప్రకారం 2021లో తెలంగాణలో 3,77,25, 000 జనాభా ఉండగా, 2031నాటికి ఆ సంఖ్య 3,92,07,000 చేరుకుంటుందని అంచనా వేశారు.
- ప్రధానమంత్రి నరేంద్రమోడీ రచించిన ఎగ్జామ్ వారియర్ పుస్తకం తెలుగు అనువాదాన్ని గవర్నర్ విశ్వభూషణ్ హరి చందన్ ఆవిష్కరించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది.
- బాపట్ల సూర్యలంక ప్రాంతంలోని అడవులలో శ్రీలంక, తమిళనాడు, కేరళ అడవులలో సంచరించే మాల్కోహా అనే పక్షులు వలస వచ్చాయి ఈ పక్షికి రెండు కాళ్ళు ముందుకు మరో రెండు వెనుకకు ఉంటాయి
- సత్యభామ పాత్రలకు ప్రతి రూపంగా నిలిచిన అలనాటి నాయక జమున మరణించారు.
- మన ఊరు-మన బడిలో భాగంగా సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో నిర్మించిన కేజీ టూ పీజీ క్యాంపస్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.
- సింగరేణి సంస్థ జనవరిలో 68.4లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసి సరికొత్త రికార్డును నెల కొల్పింది.
- 1970-71లో ఆహార ఉత్పత్తుల దిగుబడిలో దేశంలో 23వ స్థానంలో ఉన్న తెలంగాణ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) 2019-20లో సరాసరి మూడో స్థానానికి ఎగబాకింది. గతంలో తెలంగాణలో హెక్టారుకు 781 కిలోల ఆహార ఉత్పత్తులు దిగుబడి కాగా ప్రస్తుతం ఇది 3,483 కిలోలకు పెరిగింది.
- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మ తల్లులకు భక్తులు బంగారం(బెల్లం) కానుకగా సమర్పిస్తున్నారు.
- తెలంగాణలో ఇంటింటికీ స్వచ్ఛమైన నల్లా నీళ్లను సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ పథకం గూర్చి పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.
- కాకినాడ జిల్లా తుని సమీపంలో గొంప కొండ వద్ద యలమంచిలి చాళుక్యుల కాలం నాటి శాసనం లభించింది. ఇది క్రీ.శ.12వ శతాబ్దానికి చెందినది
- అష్టకాల నృసింహరామ శర్మ(80) కన్నుమూశారు. అష్టావధానంతో సమకూరిన డబ్బుతో అనంతసాగర్‌లో ఆయన సరస్వతి ఆలయాన్ని కట్టించారు.
- జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ గుట్ట వద్ద ఆదిమానవుల ఆనవాళ్లను గుర్తించారు.
- భారత్‌లో తొలిసారి హైదరాబాద్ ఆతిథ్యమిచ్చిన ప్రతిష్ఠాత్మక ఫార్ములా-ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో జాన్ ఎరిక్ వెర్న్ టైటిల్‌గెలుచుకున్నాడు.
- యూరోపియన్ కామన్ క్రెస్టల్ (చిట్టి డేగ) కడప జిల్లా సిద్దవటం సమీపంలో కనిపించింది.
- ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను నియమించారు. ప్రస్తుత గవర్నర్ బిస్వభూషన్ హరిచందన్‌ని ఛత్తీస్‌గఢ్‌కు నూతన గవర్నర్‌గా నియమించారు.
- కాకతీయుల కాలం నాటి నాణేల చరిత్రను, వాటి ప్రాధాన్యతను వివరిస్తూ ప్రముఖ నాణేల అధ్యయన నిపుణులు డా.రాజిరెడ్డి రచించిన'కాకతీయకాయిన్స్' పుస్తకాన్ని మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు.
- తల్లిపాల ప్రాముఖ్యతను వివరించడం, వాటిని పాటించడంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రికి ప్రతిష్టాత్మకమైన బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రి డేషన్ గ్రేడ్-1 వచ్చింది.



- తెలుగు సినిమాకి సాంస్కృతిక తేజాన్ని, ఉత్తేజాన్ని నింపిన కళాతపస్వికే విశ్వనాథ్(92) కన్నుమూశారు. ఆయనకు జాతీయస్థాయిలో ఎంతో పేరు తెచ్చిన శంకరా భరణం 1980 ఫిబ్రవరి 2న విడుదలైంది. అదేరోజున ఆయనయాదృచ్ఛికంగా కన్నుమూశారు.
- హైదరాబాద్‌లో జరుగుతున్న బయో ఏషియా సదస్సులో 2023 సంవత్సరానికి గాను జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రొఫెసర్ రాబర్ట్ ఎస్ లాంగర్‌కు వర్చువల్‌గా అందజేశారు.
- జనగామజిల్లా పాలకుర్తి మండలం విస్నూరు గ్రామంలో కాకతీయుల కాలం నాటి రుద్రమదేవి శిలాశాసనం ఉన్నట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు.
- 1130ఫిబ్రవరి 24న రామానుజా చార్యులచే శంకుస్థాపన చేయబడ్డ తిరుపతి నగరానికి జన్మదిన వేడు కలు నిర్వహించారు.
- అంతర్జాతీయ యోగా కేంద్రానికి వరంగల్ జిల్లా నెక్కొండలోని 180 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.
- 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన దేశ తలసరి ఆదాయ గణాంకాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన ఈ గణాంకాల ప్రకారం తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,17,115.





- ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 15 నుండి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తారు.
- కేంద్ర పశు సంవర్ధక శాఖ 2021-22కు సంబంధించి 20వ పశుగణన నివేదికను విడుదల చేసింది. దేశంలోనే అత్యధిక గొర్రెలు గల రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. మొత్తం 1,90,63,058 గొర్రెలతో రాష్ట్రం మొదటి స్థానం దక్కించుకొన్నది. తెలంగాణ తర్వాత 1.76 కోట్ల గొర్రెలతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో, 1.10కోట్ల గొర్రెలతో కర్ణాటక మూడో స్థానంలో నిలిచాయి. గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ మూడో స్థానంలో ఉన్నది. తొలిస్థానంలో ఏపీ, రెండో స్థానంలో తమిళనాడు ఉన్నాయి.
- విజయవాడలో నిర్వహించిన అహింసారన్‌కి ముఖ్య అతిథిగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీటీ ఉష హాజరయ్యారు.
- ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతి మాత్రమే ఉండాలని అమరావతి రైతుల ఉద్యమం 1200 రోజులు పూర్తి అవ్వటంతో శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి చేరుకున్నారు. గతంలో చేపట్టిన అమరావతి టు అరసవిల్లి పాదయాత్ర రామచంద్రపురం వద్ద 2022 అక్టోబర్, 23న ఆగిపోయింది.
- హైదరాబాద్‌కు చెందిన స్పేస్ టెక్ స్టార్టప్ సంస్థ స్కైరూట్ తమ 3డీ ప్రింటెడ్ క్రయోజనిక్ ఇంజిన్ ధావన్-2 లాంగ్ డ్యూరేషన్ టెస్ట్‌ను విజయవంతంగా పరీక్షించింది. గత ఏడాది నవంబర్‌లో 'విక్రమ్-ఎస్' ప్రయోగం ద్వారా దేశంలో రాకెట్‌ను ప్రయోగించిన తొలి ప్రైవేట్ సంస్థగా స్కైరూట్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.
- సికింద్రాబాద్ నుంచి తిరుపతి మధ్య నడిచే వందే భారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు.
- ఏపీలో ప్రభుత్వ వాహనాలకు ఇక 40జీ సిరీస్ కేటాయిస్తారు.
- భారత నౌకా దళానికి చెందిన తొలి వాటర్ జస్ట్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ ఐఎన్ఎస్ తుర్ముగ్లికు వీడ్కోలు పలికారు మాల్దీవులతో జరిగిన ఒప్పందంలో భాగంగా దీన్ని ఆ దేశానికి అప్పగిస్తారు.
- ఫ్యామిలీ డాక్టర్ అనే పథకాన్ని ఏప్రిల్ ఆరవ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగం గుంట్ల గ్రామంలో ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు 108 వాహనంలో విలేజ్ క్లినిక్‌ను సందర్శించి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహి స్తారు. వికలాంగులు, మంచంలో నున్న రోగుల కు ఇంటివద్దే వైద్య చికిత్స ను అందిస్తారు.
- హైదరాబాద్ నగరంలో 125 అడుగుల ఎత్తులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత రాంవన్‌జీ సుతార్, ఆయన కుమారుడు అనిల్ సుతార్ విగ్రహ నమూ నాలను తీర్చిదిద్దారు.
- తన అద్భుత ప్రతిభతో అటు క్రీడలతో పాటు చదువుల్లో రికార్డులు తిరుగ రాస్తున్న హైదరాబాదీ నైనా జైస్వాల్ 22 ఏళ్ల కే డాక్టరేట్ పట్టా అందుకున్న పిన్న వయసు భారతీయురాలిగా అరుదైన ఘనత సొంతం చేసుకుంది. ఆదికవినన్నయ్య విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకుంది. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా పై 'ఏ స్టడీ ఆన్ రోల్ ఆఫ్ మైక్రో ఫైనాన్స్ ఇన్ వుమెన్ ఎంపవర్‌మెంట్' అనే టాపిక్‌పై నైనా తన పరిశోధన చేసింది.
- రెండు సింగపూర్ ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సీ 55 విజయవంగంగా నింగిలోకి పంపింది.
- శ్రీకాకుళం జిల్లాలోని మూలపేటపోర్టకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ భూమిపూజ చేశారు.
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు.
- హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో నీరా కేఫ్‌ను ప్రారంభించారు.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'టెలి-మెంటల్ హెల్త్ సర్వీసెస్'ను ప్రారంభించింది. మానసిక సమస్యలతో సతమతమవుతున్న వారు, ఒత్తిడికి గురవుతున్న వారు టోల్ ఫ్రీ నంబర్ 14166 లేదా 18009 14416ను సంప్రదించవచ్చు.
- కొలిచాల మల్లినాథసూరి పేరిట ఆయన జన్మస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనిప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.
- హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పరిధి బీఎన్ఆర్ హిల్స్ వద్ద గల తాబేలు గుండు కింద కొత్త రాతియుగపు ఆనవాళ్లను గుర్తించారు.
- జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్ జాబితాలో చేర్చింది.
- కాకతీయ రాణి రుద్రమదేవి మరణకాలాన్ని తెలియజేసే శాసనం పల్నాడు జిల్లాలోని కృష్ణానది ఒడ్డున ఉన్న బైరవ గుట్టపై లభ్యమైంది. ఈ వివరాలతో రుద్రమ దేవి 1289 సంవత్సరం నవంబర్ మాసంలో చనిపోయినట్లుగా భావిస్తున్నారు.
- జనగామజిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామం లోని రాములోరి గుట్టపై శాతవాహనుల కాలం నాటి ఆనవాళ్లను గుర్తించినట్లు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. శాతవాహనులకు విదేశాలతో వాణిజ్య సంబంధాలున్నట్టు తమపరిశీలనలో తేలిందని చెప్పారు.
- 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం. తెలంగాణ రూ.2,75,443 తలసరి ఆదాయంతో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉన్నది.
- ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాకు చెందిన ప్రముఖ తెలుగు కథా రచయిత, సాహితీవేత్త కేతు విశ్వనాథ్ రెడ్డి(84) మరణించారు.
- 2014 జూన్ 2న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2023 జూన్2తో తొమ్మిదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. తద్వారా తెలుగు రాష్ట్రానికి, నిరంతరాయంగా, అత్యధికకాలం ముఖ్య మంత్రిగా రికార్డు సృష్టించారు. ముఖ్య మంత్రులుగా పనిచేసిన తెలుగువారిలో, అత్యధిక కాలం ఆ పదవి లో ఉన్న రికార్డు టీడీపీ నేత చంద్రబాబు నాయుడు పేరిట ఉన్నది. ఆయన మూడు విడతల్లో మొత్తం 13 ఏళ్ల 247 రోజుల పాటు సీఎంగా ఉన్నారు.
- రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్రసమితిగా మారింది.
- అంతర్జాతీయ స్థాయి న్యాయ సదస్సుకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వనున్నది. సెప్టెంబర్ 16, 17న ఈ సదస్సు నిర్వహించనున్నట్టు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ తెలిపింది.
- ఏపీలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటిదాకా అమలుచేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి ఆ స్థానంలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్)-2023 అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. దీని ప్రకారం మూల వేతనంలో 50 శాతాన్ని పింఛనుగా చెల్లిస్తారు.
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మెర్క్యూరియల్ రైజ్ ఆఫ్ తెలంగాణ బుక్‌ను ఆవిష్కరించారు.
- తెలుగు భాషా పరిరక్షణ కోసం 'జై తెలుగు' పార్టీని ఏర్పాటు చేసినట్టు కవి, ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ప్రకటించారు. తెలుగు భాషా, సంస్కృతి కోసం ఈ ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేశారు.
- ప్రముఖపుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిలో (శేషాచలం అటవీ ప్రాంతంలో) అరుదైన జీవి నామాల తొండని అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఫారెస్ట్ లిజార్డ్‌గా పిలిచే తొండ అలిపిరి సమీపంలో కనిపించింది. నిగనిగలాడే నల్లని శరీరం వెన్నెముక మీద తెల్లని నామం దిద్ది, మధ్యలో ఎర్రని తిరుచూర్ణం పెట్టినట్లు ఫారెస్ట్ లిజార్డ్ ఉంది.




- మహిళా రెజర్లు దాఖలు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది.
- ఇండియన్ రైల్వేస్ తయారు చేస్తున్న వందే భారత్ రైళ్ ఇప్పటివరకు తెలుపు, నీలం రంగులో ఉండేవి. ఇకనుంచీ రైళ్ల కలర్‌ను కాషాయంలోకి మారుస్తున్నారు.
- భారత్ ఆతిథ్యంలో షాంఘై సహకార సంస్థ సదస్సు వర్చువల్ విధానంలో జరుగనుంది.
- కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇకపై ఇందులోనే రాజకీయ పార్టీలు తమ ఆర్థిక వివరాలను వెల్లడించాలి.
- జి-20 సదస్సు మూడవ ముఖ్యమైన సమావేశం జూన్ 9 నుండి జూన్ 16 వరకు 8 రోజుల పాటు జరగనున్న సదస్సుకు కర్ణాటకలోని ప్రపంచ వారసత్వ ప్రదేశం హంపి వేదిక కానుంది. ఈ సదస్సుతో విజయనగర సామ్రాజ్య నిర్మాణ శైలిని, విజయనగర సామ్రాజ్య వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి హంపిలో ఈ సదస్సు నిర్వహిస్తారు.
- 2023 జూన్ నెలలో దక్షిణ భారతదేశంలో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. ఇది గత 123 ఏళ్లలో తక్కువ వర్షపాతం అని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.
- రోడ్డు భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. N2, N3 కేటగిరీలకు చెందిన ట్రక్కుల క్యాబిన్‌లలో ఏసీలను తప్పనిసరి చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.
- బహుభార్యత్వంపై నిషేధం విధించనున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ వెల్లడించారు.






- అబుధాబిలో ఐఐటీ- ఢిల్లీ క్యాంపస్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ, అబుధాబి ఎడ్యుకేషన్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్‌మెంట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.
- ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ దేశంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన రెండో వ్యక్తిగా రికార్డు సృష్టించారు. అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు ఇప్పటికీ సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిటే ఉన్నది. ఆయన 1994 డిసెంబర్12 నుంచి 2019 మే 27 వరకు 24 ఏళ్లకుపైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. తరువాత రెండోస్తానంలో ఉన్న బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసును వెనక్కి నెట్టి నవీన్ పట్నాయక్ ఈ ఘనత సాధించారు. ఐదోసారి ఒడిశా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నవీన్ పట్నాయక్ 2000మార్చి 5న తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. 23 ఏళ్ల 138 రోజులుగా ఆయన ఆ పదవిలో కొనసాగుతున్నారు. బెంగాల్ మాజీ సీఎం జ్యోతి బసు 1977 జూన్ 21 నుంచి 2000 నవంబర్ 5 వరకు 23 ఏండ్ల 137 రోజులపాటు పదవిలో కొనసాగారు. చామ్లింగ్, జ్యోతిబసు తర్వాత వరుసగా ఐదుసార్లు ముఖ్య మంత్రి అయిన మూడో నేత నవీన్ పట్నాయక్
- వారణాసిలోని జ్ఞానవాపి మసీదుకు కార్బన్ డేటింగ్ (వయసునిర్ధారణ) పరీక్షలను నిర్వహించేందుకు వారణాసి కోర్టు అంగీకరించింది.
- 'మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన ఘటన తీవ్రంగా కలచివేసిందని, ప్రజాస్వామ్య దేశంలో ఇది ఆమోదయోగ్యం కాదనీ హింసకు పాల్పడేందుకు మహిళలను సాధనాలుగా వాడుకో వడం ఆమోదనీయం కాదు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు హెచ్చరించింది.
- కేరళ మాజీ సీఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఊమెన్ చాందీ(79) కన్నుమూశారు.
- దేశవ్యాప్తంగా ఏడు హైకోర్టుల్లో లైవ్ స్ట్రీమింగ్ ప్రారంభమైంది. అవి గుజరాత్, గువాహటి, ఒరిస్సా, కర్ణాటక, ఝార్ఖండ్, పాట్నా, మధ్యప్రదేశ్.
- మహిళలపై జరిగిన లైంగిక దాడి, హత్యా నేరాలలో 2017 నుంచి 2021 మధ్య 218 కేసులతో యూపీ మొదటి స్థానాన్ని ఆక్రమించుకుంది. దీని తర్వాతి స్థానాల్లో అస్సాం(191), మధ్యప్రదేశ్ (166), మహారాష్ట్ర (133) ఉన్నాయి.
- దేశంలో పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. 2018 లో 2,967గా ఉన్న పులుల సంతతి 2022 నాటికి 3,682కు పెరిగింది.
- హిందీని ప్రధాన భాషగా అంగీకరించే ప్రసక్తే లేదని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెప్పారు.
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రెండో విడత భారత్ జోడో యాత్ర షెడ్యూల్ గుజరాత్ నుంచి ప్రారంభమై ఈశాన్య రాష్ట్రం మేఘాలయాలో ముగుస్తుంది. 2022 సెప్టెంబర్ 7న రాహుల్ గాంధీ తొలి విడత భారత్ జోడో యాత్ర కన్యాకుమారిలో ప్రారంభమై 2023 జనవరి 30న శ్రీనగర్‌లో ముగిసింది. 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 130 రోజుల పాటు 3970 కిలోమీటర్ల మేర జోడో యాత్ర సాగింది.
- కేరళలో ఆర్థిక సంక్షోభం నెలకొన్నట్లు ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్ పేర్కొన్నారు.
- దేశంలో పులలసంఖ్య పెరిగిందని కేంద్రం తెలిపింది. 2006లో 1,411 పులులు ఉండగా, 2022 నాటికి ఈసంఖ్య 3,682కు పెరిగిందని వెల్లడిం చింది.
- భారతదేశపౌరుల వ్యక్తిగత డాటా రక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన 'డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ బిల్లు-2023'కు లోక్‌సభ ఆమోదం లభించింది.
- గత మూడు నెలలకు పైగా మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై సుప్రీంకోర్టు కమిటీని నియమించింది. ఈ కమిటీకి జమ్ముకశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిట్టల్ నేతృత్వం వహిస్తారని, బాంబే హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ శాలిని పీ జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆశా మీనన్ సభ్య లుగా ఉంటారని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొ న్నది.
- భారత నౌకాదళంలోకి కొత్త యుద్ధనౌక వింధ్యాగిరి చేరనున్నది.
- .కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్) పేరును ప్రధాన మంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా మార్చడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తపరచారు.
- ప్రధాని మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రకటించిన 'విశ్వకర్మ' పథకం కోసం రూ.13 వేల కోట్లకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చేతివృత్తి కళాకారులకు రాయితీపై 5శాతం వడ్డీరేటుతో రుణాలు ఇవ్వనున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.
- కోర్టుల్లో కేసుల విచారణ, తీర్పుల్లో మహిళల ప్రస్తావనలో ఉపయోగించాల్సిన పదాలు, వ్యాఖ్యలకు సంబంధించి 'హ్యాండ్‌బుక్ ఆన్ కంబాటింగ్ జెండర్ స్టీరియోటైప్స్' పేరిట 30 పేజీల పుస్తకాన్ని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆవిష్కరించారు.
- దేశంలోనే తొలిసారిగా 3డీ ప్రింటెడ్ పోస్టాఫీసును బెంగళూరులో ప్రారంభించారు.
- 23 ఆగష్టు 2023 సాయంత్రం గం.6.04ని॥లకు చంద్రునిపై విక్రమ్ లాండర్ విజయవంతంగా దిగింది. చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రాంతానికి శివశక్తిగా నామకరణం చేశారు. చంద్రయాన్-2 కూలిన ప్రాంతానికి తిరంగాగా పేరు పెట్టారు. ఆగస్టు 23వ తేదీని ఇక నుంచి నేషనల్ స్పేస్ డేగా సెలబ్రేట్ చేసుకోనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.
- పీఎస్ఎల్ వీసీ-57 వాహకనౌక ద్వారా ఆదిత్య ఎల్-1ను ఇస్రో విజయవంతంగా నింగిలోకి పంపింది. (సెప్టెంబర్2న) ఈ మిషన్ ద్వారా సూర్యుడి కరోనాపై పరిశోధనలు జరుపనున్నది. ఈ శాటిలైట్‌ను భూమి నుంచి 15లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజ్ పాయింట్-1 వద్ద కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది. ఉపగ్రహం ద్వారా అతి దగ్గరి నుంచి సౌర వ్యవస్థపై నిఘా పెట్టి.. సౌర తుఫానులు, సూర్యుడి పుట్టుక, అక్కడి వాతావరణం, పరిస్థితులపై అధ్యయనం చేయనున్నది.ఈ లాగ్రాం జియన్ పాయింట్ భూమి నుంచి 1.5 మిలియన్ కిలో మీటర్ల దూరంలో ఉంది. ఆదిత్య ఎల్-1లో ఇస్రో ఏడు పేలోడ్స్‌ను పంపింది. ఇవి సూర్యుడిపై వివరంగా అధ్యయనం చేయనున్నారు. సూర్యుడిపై అధ్యయనం కోసం శాటిలైట్‌ను ప్రయోగించిన ఐదో దేశంగా భారత్ అవతరించింది. అమెరికా, జపాన్, చైనా, ఈయూల సరసన నిలిచింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ ఏడాది అక్టోబర్‌లో గగన్‌యాన్ మిషన్‌ను అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమైంది.
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రచారకర్తగా సచిన్ టెండూల్కర్‌ను నియమించింది.
- మణిపూర్‌లో చెలరేగిన హింస, ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన, ఇతర అల్లర్లకు సంబంధించి సీబీఐ దర్యాప్తు చేస్తున్న 17 కేసుల విచారణను అస్సాంకు సుప్రీంకోర్టు బదిలీ చేసింది. ఈ కేసులను వేగంగా విచారించడానికి ఎంతమంది అవసరమైతే అంత మంది జడ్జీలను నామినేట్ చేయాలని గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఆదేశించింది
- గత ఏడేళ్లలో మూల్యాంకనం చేసిన 359 పక్షి జాతులలో 40 శాతం (142) క్షీణించాయని 'భారత్‌లోని పక్షుల స్థితి' పేరుతో వెలువరించిన ఈ నివేదిక వెల్లడించింది.
- కశ్మీర్ లోయలో శ్రీనగర్‌లో ఉన్న ఇందిరాగాంధీ స్మారక తులిప్ గార్డెన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకుంది.
- చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై ఆక్సిజన్, సల్ఫర్ మాత్రమే కాకుండా పలు ఖనిజాలు ఉన్నట్లుగా గుర్తించింది. చంద్రుడి ఉపరితలంలో అల్యూమినియం, కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, ఆక్సిజన్ ఉన్నాయని ప్రజ్ఞాన్ రోవర్ గుర్తించింది.
- డిగ్రీ సర్టిఫికెట్స్, ప్రొవిజినల్ సర్టిఫికెట్స్‌పై విద్యార్థుల ఆధార్ నంబర్లను ముద్రించరాదని పేర్కొంటూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఉత్తర్వులు జారీచేసింది. దేశవ్యాప్తంగా అన్ని వర్సిటీలకు మార్గదర్శకాలను విడుదల చేసింది.






- దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు 8 సభ్యుల ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అధీర్ రంజన్‌చౌదరి, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులామ్‌నబీఆజాద్, ఫైనాన్స్ కమిషన్ మాజీచైర్మన్ ఎన్‌కేసింగ్ సభ్యులుగా ఉంటారు.
- చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్1 ప్రయోగాల అనంతరం ఖగోళరంగంపై అధ్యయనం చేసేందుకు ఎక్స్-రే పోలరిమీటర్ శాటిలైట్ (ఎక్స్‌పోశాట్)ను ఇస్రో ప్రయోగించనున్నది.
- దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్టాత్మక జీ20 సదస్సు ఘనంగా ప్రారంభమైంది.
- కర్ణాటకలో విధులు నిర్వర్తించే బ్యాంకు ఉద్యోగులు ఇకపై కన్నడలోనే మాట్లాడాల్సి ఉంటుంది.
- దేశంలోని థర్మల్ విద్యుత్తు సంస్థలన్నీ తాము వాడే బొగ్గులో కనీసం 4 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.
- 'సనాతన ధర్మం' డెంగీ, మలేరియా లాంటిదని, దాన్ని నిర్మూలించాలని తమిళనాడు మంత్రి ఉదయ నిధి స్టాలిన్ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పాత భవనంలోనే మొద లవుతాయని, మరుసటి రోజు (సెప్టెం బర్19) నుంచి కొత్త భవనంలో నిర్వహించను న్నారు.
- ఢిల్లీలో రెండురోజుల పాటు జరిగిన జీ-20 సదస్సు ముగిసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో విశ్వ శాంతిని కాంక్షిస్తూ జరిగిన ప్రార్థనలతో సదస్సు ముగిసినట్టు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.
- చంద్రయాన్-3 ల్యాండింగ్ వీడియోకు 80 లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయని యూట్యూబ్ చీఫ్ నీల్ మోహన్ తెలిపారు.
- ఇండియాలో సుమారు 150 ఎలిఫెంట్ కారిడార్లు ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 26 కారిడార్స్ ఉన్నాయి.
- భారత పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదం పొందింది.
- భారత ప్రజాస్వామ్య చరిత్రలో మరో అధ్యాయం మొదలైంది. 75ఏళ్లుగా భారత ప్రజాస్వామ్యానికి చిరునామాగా నిలిచిన పార్లమెంటు పాత భవనానికి వీడ్కోలు పలికారు. పాతపార్లమెంట్‌ను సంవిధాన్ సదన్‌గా పిలుస్తారు. 19 సెప్టెంబరు 2023 నుంచి కొత్త భవనంలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు 18 సెప్టెంబరు 2023న పాత పార్లమెంటు భవనంలో ప్రారంభం కాగా, తరువాతరోజు కొత్త భవనం లోకి మారాయి. తొలి బిల్లుగా చట్ట సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అభియాన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
- సంప్రదాయ కళలు, కళాకారుల్ని ప్రోత్సహించేందుకు రూ.13వేలకోట్లతో 'విశ్వకర్మ యోజన' పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభిం చారు.
- రామేశ్వరం సమీపంలోని మండపం సముద్రతీరంలో శాస్త్రవేత్తలు ఇటీవల కనుగొన్న కొత్త సముద్రపు సూక్ష్మజీవి(టార్టిగ్రేడ్)కి మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం పేరు పెట్టారు.
- భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎంఎస్ స్వామినాథన్ (98) కన్నుమూశారు.
- ఒడిసాకు చెందిన యువ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వాతీ నాయక్‌కు ప్రతిష్ఠాత్మకమైన నార్మన్ ఇ బోర్లాగ్ అవార్డు లభించింది.
- బాలీవుడ్ లెజెండరీ నటి, డ్యాన్సర్ వహీదా రెహమాన్‌కు దాదా సాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ ప్రకటించారు.

## ఘనంగా లూర్దుమాత గుహ ప్రతిష్ఠ కార్యక్రమం



మాచర్ల, మేజర్‌న్యూస్:
మాచర్ల మండల పరిధి రాయవరం గ్రామంలో లూర్దుమాత గుహ ప్రతిష్ఠ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు మేత్రాసణ పీఠాధిపతులు మోస్ట్ రేవ డాక్టర్ చిన్నా బత్తిని భాగ్యయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యయ్య మాట్లాడుతూ చమకూర రాజారెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాయవరం గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో లూర్దుమాత గుహ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయవరం విచారణ గురువులు ఫైర్ల రత్నబాబు, నరసరావుపేట విచారణ గురువులు మోపూరి రాయపురెడ్డి, మాచర్ల విచారణ గురువులు రెవ.ఫా.కొమ్మారెడ్డి రఫేల్ రెడ్డి, రెంటచింతల విచారణ గురువులు రెవ.ఫా.మర్రెడ్డి, దుర్గి విచారణ గురువులు రెవ.ఫా. కన్నా అనిల్, సాగర్ మాత జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రెవ.ఫా.ఎలీషా, బొమ్ము నాగరాజు, బూసా రాజారావు, బొమ్ము భాస్కర్, భీమిశెట్ల జోజయ్య,గమిడి జోజి తదితరులు పాల్గొన్నారు.

## ఆవోపా క్యాలెండర్ ఆవిష్కరణ



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
ఆర్యవైశ్య ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్ (ఆవోపా) క్యాలెండరు మంగళవారం ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం మాచర్ల పట్టణంలో జరిగింది. స్థానిక వెంకటవాణిచిట్ ఫండ్ లోజరిగిన కార్యక్రమంలో ఆవోపా అధ్యక్షులు జెవీఎస్ ప్రసాదు, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో చేయవలసిన కార్యక్రమాలను వివరించారు. పేద విద్యార్థులకు గుర్తించి వారికి కావలసిన ఫీజులు, నోట్స్ పుస్తకాలను అందించాలని కోరారు. త్వరలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఆవోపా ఆధ్వర్యంలో 2023 సంవత్సరంలో జరిగిన సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా నేతలు చుండూరు వెంకటేశ్వర్లు, రంగా లక్ష్మీనారాయణ, మాజీ ప్రధానోపాధ్యాయులు టీ.ఈశ్వరయ్య, రాచమడుగు ప్రసాదు, తిరివీధుల వెంకటనాగేశ్వరరావు, పందిరి నరసింహారావు, చుండూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

# జగన్ పాలనలో పేద ప్రజలు బ్రతకలేని పరిస్థితుల్లో ఉన్నారు: మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్
జగన్ దరిద్రగొట్టు పాలనలో రాష్ట్రంలో పేదలు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. విధిలేని పరిస్థితుల్లో అన్ని వర్గాల మహిళలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాలనను ఒకరోజు కూడా భరించలేమనే పరిస్థితికి ఈ రాష్ట్రంలో ఉన్న పేదవారందరూ వచ్చారన్నారు ప్రత్తిపాటి. గుడివాడ మల్లాయపాలెం గ్రామంలోని అలంకృత ఫంక్షన్ హాలు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఈ నెల 18న నిర్వహించనున్న రా కదిలిరా బహిరంగ సభ ఏర్పాట్లను తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. 2లక్షల మందికి పైగా తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేందుకు వీలుగా 25 ఎకరాల్లో సభా ప్రాంగణం నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ గుడివాడలో నిర్వహించే రాకదిలిరా బహిరంగసభ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, తెదేపా-జనసేన ప్రభుత్వం ఏర్పడాలని కోరుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో ఎటు చూసినా నకిలీ, కల్తీ మద్యం ఏరులై పారుతోందని, మద్యపానం నిషేధ స్తామని మహిళలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ నిషేధించకపోగా ధరలు పెంచి పేదల రక్తాన్ని జలగలా పీలుస్తోందని ఆరోపించారు. నాసిరకం మద్యంతో ఆడపడుచుల మాంగల్యాల్ని బలి తీసుకుంటోందని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలోనే రానున్న ఎన్నికలు జరగబోతున్నాయని స్పష్టం చేశారు ప్రత్తిపాటి. చరిత్రలో ఎవరికి సాధ్యం కాని రీతిలో జగన్ ప్రజలకు మరిచిపోలేని పీడకల్ని మిగిల్చారని ఎద్దేవా చేశారు. అందుకే జగన్ మరోసారి సీఎం గెలవకూడదని 5 కోట్లమంది ఆంధ్రులు స్థిరమైన నిర్ణయానికి వచ్చారన్నారు. ఈఎన్నికలే జగన్‌రెడ్డికి చివరి వని కూడా స్పష్టం చేశారు ప్రత్తిపాటి. జగన్ సొంత పార్టీలోనే తిరుగుబాటు మొదలైందన్నారు. ఎన్నికల నాటికి అది జగన్‌ను పూర్తిగా ముంచేయడం తథ్యమన్నారు.

# జయహో బిసి మహాసభపై సన్నాహక సమావేశం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు జయహో బీసీ కార్యక్రమం నియోజవర్గ స్థాయిలో నిర్వహించడానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి వర్యులు కన్నా లక్ష్మి నారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం బీసీలను ఎప్పుడు మోసం చేస్తూనే ఉందని, బీసీ నేత చంద్రయ్య ను హత్య చేసారని, ప్రాణం పోతున్న కూడా జై చంద్రబాబు అనే అన్నారని బీసీ లలో తెలుగుదేశం పార్టీ పట్ల వున్న అభిమానానికి రుణ పడి ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లోబీసీ సెల్ నియోజకవర్గం కన్వీనర్ తోరటి వెంకట్రావు,రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, పల్నాడు జిల్లా తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య, వడ్డెర సంగం రాష్ట్ర నాయకులు బత్తుల వెంకటస్వామి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రాఘవ యాదవ్, పల్నాడు జిల్లా బీసీసెల్ ఉపాధ్యక్షులు దప్పుకోట్టు నారాయణ, పల్నాడు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆరెపల్లి ఏడుకొండలు, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి జానీ బాబు, పట్టణ బీసీ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్రావు, పట్టణ బీసీ సెల్ నాయకులు మారెళ్ల స్వామి, సత్తెనపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మల ఏడుకొండలు, పల్నాడు జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, ముప్పాళ్ల మండల బీసీ అధ్యక్షులు నల్లగొర్ల నరసింహారావు, రాజుపాలెం మండల బీసీ అధ్యక్షులు వేల్పుచూరి శివ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**టిడిపిలో 100 కుటుంబాలు చేరిక...!!**

రాజుపాలెం మండలం, కొండమోడు గ్రామం, వీరమ్మ కాలనీ నుంచి వేపూరి రామయ్య, అంకాల ప్రభుదాస్, వర్ల శ్రీనివాస్, కోట జోసెఫ్, చావా సామ్యూల్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి 100 ఎస్సీ కుటుంబాలు, మహిళలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారిని, కన్నా లక్ష్మి నారాయణ సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ... మీకు అండగా ఎప్పుడు వుంటా అని హామీ ఇచ్చారు. గ్రామానికి సంబందించిన సమస్యలు తెలుగుదేశం- జనసేన కూటమి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, మాజీ ఎంపీపీ గుత్తా వెంకట్రావు, ఎస్సీ సెల్ నాయకులు శనగ పూల నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, మాజీ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా బాబూరావు, అంచుల నరసింహారావు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాఘవ యాదవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగీతరావు పాల్గొన్నారు.

## పిఆర్కె పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:
పి ఆర్ కె, పివిఆర్, నెహ్రూ నగర్ యూత్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ రామిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా పట్టణంలోని నెహ్రూ నగర్ లో భారీ రంగవల్లుల పోటీ నిర్వహించారు . వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయవాది మరుమముల శ్రీనివాస్‌శర్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు ప్రధానం చేశారు. మొదటిబహుమతిగా ఆటోమేటిక్ వాషింగ్ మిషన్, రెండు బహుమతిగా టేబులు వెట్ గ్రైండర్, సిహెచ్ పద్మావతి, మూడో బహుమతి పి అనూష, జై దివ్య, 4 వ బహుమతిగా, ఐదవ బహుమతి శిరీష, ఆరో బహుమతి, తాళ్ల గోవర్ధని, పొందారు. అలాగే ఈ పోటీ లో పాల్గొన్న 175 మందికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పోలూరు నరసింహారావు, మాజీ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘు రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, కౌన్సిలర్ రామాంజిరెడ్డి, గట్ల కోటిరెడ్డి అరుణ, అలీ, జీవన్, కొమ్మిరెడ్డి గిరివర్ధన్ రెడ్డి, కొమ్మారెడ్డి అంజిరెడ్డి, మంజుల మల్లికార్జునరావు, నర్రాదుర్గారెడ్డి, కొండా బ్రహ్మారెడ్డి మారేబోయిన కృష్ణ, కొండసాని మంగిరెడ్డి పొట్లపాటి వెంకటరెడ్డి జడ్జిలుగా డాక్టర్ కమలహాసన్ డాక్టర్ అనురాధ, అనిల్ వ్యవహరించారు.

## పురుషోత్తపట్నంలో ముగ్గుల పోటీలు అభినందనీయం: పెంట్యాల బాలాజీ



చిలకలూరిపేట మేజర్‌న్యూస్
పట్టణంలోని పురుషోత్తపట్నంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ నాయకులు పెంటేలా బాలాజీ. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు రజియా సుల్తానా, వనిత, జనసేన పార్టీ మండల నాయకులు, పట్టణ నాయకులు. పాల్గొని గ్రామ ప్రజలు వేసిన ముగ్గులని ప్రజల సమక్షంలో వీక్షించి వారందరికీ బాగా వేసినందుకు శుభాకాంక్షలు తెలియజేసి ముగ్గులు వేసిన వారికి ప్రథమ బహుమతి. ద్వితీయ బహుమతి. తృతీయ బహుమతి అందజేశారు.
పెంటెల బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ మీ బిడ్డగా అందరు ఆశీర్వదించి ఈసారి ప్రతి ఒక్కరు ఓటు వేసి ముఖ్యమంత్రి చేసే బాధ్యత మీ అందరి పైన ఉందని తెలియజేశారు అలాగే తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ పొత్తులో పోటీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు. కొసన పిచ్చయ్య, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, ఎస్సార్ టైలర్. పగడాల వెంకటేశ్వర్లు. అచ్చు కోలా అరుణ్‌కుమార్ అచ్చు కోలా బ్రహ్మ స్వాములు, పసుపులేటి అనురాధ, అనిల్ సుబ్బు. తెలుగుదేశం పార్టీ నాయకులు .గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.